# కొలిమి

## యం. ఉమామహేశ్వరరావు

నిప్పులు చెఱగుతున్న ఎడారిలో అక్కడక్కడా కనిపిస్తున్న ఎండిపోయిన వృక్షాల్లా, ఊ రనే ఆ చోట తాటి కమ్మలతో కప్పిన ఇళ్ళు కనిపిస్తున్నాయి. దాదాపు మూడు వందలకు పైగా ఉంటాయి. ఆ ఇళ్ళ మధ్యలో చెదురు మదురుగా నాలుగయిదు పెంకు టిళ్ళు, ఓ నాలుగు డాబా ఇళ్ళు కనిపిస్తున్నాయి. ఊరిని అనుకుని ఎప్పుడూ విరుచుకు పారే 'గెడ్డ' ఎండిపోగా, దిక్కుతోచని బిడారులాగ ఓ ఎడ్లబండి గెడ్డ మధ్య 'గోర్జి' లోంచి మెల్లగా కదుల్తూ వస్తోంది.

కళ తగ్గిపోయి, కాంతు లుడిగిన ముఖంతో నిర్లిప్తంగా చూస్తూ కర్రతో తయారుచేసిన ఓ పెద్ద చక్రాన్ని త్రిప్పుతోంది రాణెమ్మ.

రాణెమ్మ నల్లటి శరీరం చెమట కారుతోంది. కొప్పు ముడి విడిపోయి ఆమె వీపుమీద పొర్లాడుతుంటే, ఆమె లోతుకు పోయిన కళ్ళలోకి నుదుటిమీద నుంచి జారుతున్న చెమట బిందువులు పడి కళ్ళు మండసాగేయి.

ధర్మ సంస్థాపనార్థం చేస్తున్న యజ్ఞంలోంచి నేతి స్పర్శకు నాలుకలు చాస్తూ పైకెగసిపడుతున్న అగ్నికీలల్లాంటి వేడి సెగలు పోస్తున్న ఆ కొలిమి ముందు కూర్చుని దీక్షగా తన పని చేసుకుపోతున్నాడు, రాణెమ్మ భర్త భద్రయ్య. యముని మహిషపు లోహ ఘంటలు మోగుతున్నట్లుగా తన చేతిలోని పెద్ద ఇనుప సుత్తితో కొడుతూ కొలిమిలోని ఎఱ్ఱటి ఇనుప ముద్దను తన క్కావలసిన ఆకారంలోకి మార్చుకుంటున్నాడు భద్రయ్య. కొలిమి భుగ భుగ మంటూ మండుతునే ఉంది. చుట్టూ వేడి గాలులు వీస్తున్నాయి. అయినా సరే భద్రయ్య ప నాపలేదు. ఉదయం ఎప్పుడో ఓ అల్యూమినియం గిన్నెలోని నాలుగు మెతుకులు కలిసిన గంజిని కడుపులో పోసుకుని ఆ కొలిమి దగ్గరే కూర్చుండిపోయాడు.

భద్రయ్య దృష్టి తను చేస్తున్న పని మీదనే ఉంది. ఆ సమయంలో అతనికి తన ఆకలి గాని, తన భార్య అలసట గాని ఏవీ గుర్తుకు రాలేదు. సాయంత్రానికల్లా కత్తులు తయారుచేసి పెద్ద రైతుకు పంపించాలి. ఒకటీ రెండూ కాదు. ఏకంగా యాభై కత్తులు... మరో పది ఈటె ములుకులు తయారుచేయాలి. లేకుంటే పెద్ద రైతుతో తగు వొస్తుంది. భద్రయ్య కళ్ళలో కొలిమిలోని నిప్పులు ప్రతిఫలిస్తున్నాయి. అతని శరీరంలోంచి రక్తం, మాంసం కరిగి నీరై పోతోంది

ఏటా జరుగుతున్న మారెమ్మ జాతరకు ఈ ఏడు చాలా ప్రాముఖ్య మిస్తున్న ఆ ఊరి జనాల్లో కల్లా పెద్ద జమీందారు పెద్ద రైతు. అతని పేరు ధర్మరాజు. చేసే పనులు మాత్రం ధర్మానికి విరుద్ధం. ఆ ఊళ్ళో అతని మాటకు తిరుగులేదు. అతని తీర్పు ఏదైనా పాటించాల్సిందే. వందల సంఖ్యలో అనుచరులు, లక్షల రూపంలో ధనలక్ష్మి అత న్నెప్పుడూ కాస్తుంటారు.

ముందు రోజు ఆ ఊళ్ళో కమ్మరి పని చేసే భద్రయ్యకు కబు రంపేడు పాలెగాడితో. ఆఘమేఘాలమీద పరుగులు పెట్టుకుంటూ ఆయన వాకిట్లో నించున్నాడు భద్రయ్య.

ఒక్క చూపుతో, ఒక్క సైగతో తెల్లారి చేయవలసిన పనిని ఒప్పగించి లోపలకు వెళ్ళిపోయేడు ధర్మరాజు. "అలాగే బాబయ్యా!" అంటూ మారుమాట్లాడకుండా తిరిగి వచ్చేడు భద్రయ్య. అతని వెనకనే కత్తులకీ, ఈటె ములుకులకీ కావలసిన ముడిసరుకు కొలిమి ముందు పోగయింది.

పైన ఎండా, కొలిమి వేడీ కలిసి భద్రయ్య శరీరాన్ని దహించి వేస్తున్నాయి. అతని ఒంట్లోని రక్తం నీరై ధారలు ధారలుగా స్రవిస్తోంది. కొలిమిలోని మంట అతని ఎముకల్లోనికి పోయి గుజ్జును వేయిస్తోంది. అతని శరీరంలోని ప్రతి అవయవం ఎండకూ, వేడికీ తీవ్రంగా గురౌతున్నాయి.

విపరీతంగా దాహం వేసిం దా సమయంలో.

"ఇదిగో... నిన్నే! కసిన్ని మంచినీళ్ళు అందుకో..."

కొలిమి చక్రాన్ని తిప్పుతున్న భార్యకు చెప్పేడు ఆయాసంగా. భర్త అవస్థను గ్రహించింది రాణెమ్మ. చేస్తున్న పని ఆపి మంచినీళ్ళు తేవడానికి ఇంట్లో కెళ్ళింది.

చుట్టూ ఓసారి చూసేడు భద్రయ్య. దూరంగా గెడ్డ గోర్జిలోంచి అటే వస్తున్న ఎడ్ల బండి కనిపించింది. లాగలేక లాగుతూ అవస్థలు పడుతున్నాయి ఎడ్లు.

"హూ! తన బ్రతుక్కూ, ఆ పశువుల బ్రతుక్కూ ఏవీ తేడా లేదు... తెల్లవారి లేచింది మొదలు రాత్రివరకూ ఇలా రెక్కలు ముక్కలు చేసుకొని పాటు పడాల్సిందే. చేసిన పనికి తగిన కూలి డబ్బు ఏ రోజు కా రోజు అందినట్లయితే ఏ బాధా ఉండకపోను. కాని, అలా జరగలే దెన్నడూ. తన కూ లిమ్మని పెద్ద రైతును అడగలేడు. తనకు, తన భార్యకూ కడుపునిండా కూ డుండదు ఒకో రోజు.

"మంచినీళ్ళు!"

ఓ పెద్ద అల్యూమినియం పాత్ర నిండుగా నీళ్ళు తెచ్చి భర్తకు అందించింది రాణెమ్మ. ఆత్రంగా ఆ నీళ్ళందుకుని కడుపునిండా తాగేడు. ఒంట్లోని వేడి కాస్త చల్లారిన ట్లనిపించింది. నడుంకు బిగించి కట్టిన గుడ్డ విప్పి ముఖం, చేతులూ, ఛాతీ తుడుచుకున్నాడు. ఏదో శబ్దం అయితే భార్యా భర్త లిద్దరూ అటు చూశారు గెడ్డ లోంచి వచ్చిన ఎడ్ల బండి ఆగి ఉందక్కడ. బండిని తోలుకొచ్చిన ముసలి వా డొకడు నించుని ఉన్నాడు.

అతన్ని చూస్తూనే ఎఱ్ఱగా జేవురించింది భద్రయ్య ముఖం. రాణెమ్మ ఏవీ మాట్లాడలేదు. భర్త ఖాళీ చేసిన అల్యూమినియం పాత్రను తీసుకుని లోపలకు కదిలింది. ముసలాడు నెమ్మదిగా వచ్చే డక్కడికి.

"ఏం భద్రయ్యా! ఎంతవరకూ వచ్చింది పని?" చేతిలోని చుట్టను కొసను కొరికి బయటకు ఊస్తూ అడిగేడు ముసలాడు.

"అవుతున్నది కదయ్యా! నేనేం ఖాళీగా కూర్చున్నానా? ఎండన బడి ప్రొద్దుట్నుంచి ఇదిగో ఈ పని మీదనే ఉన్నాను..." అంటూ అంతవరకూ తను తయారుచేసిన కత్తుల్ని చూపించేడు ముసలాడికి.

కొలిమిలో ఎఱ్ఱగా మండుతున్న ఓ బొగ్గును అందుకుని దాంతో చుట్ట అంటించుకున్నాడు ముసలాడు.

"సాయంత్రాని కల్లా పని పూర్తయిపోవాల! మళ్ళా ఈ టన్నిటినీ బండిలో ఏసుకుని ఊరి బయలకు చేర్చాల!" చుట్ట పొగ గాల్లోకి వదుల్తూ పలికేడు ముసలాడు. నిశ్శబ్దంగా తలూపేడు భద్రయ్య.

"ఇదిగో భద్రయ్యా! నువ్వు నీ పనిమీదే ఉండు సుమా! ఎండలో వొచ్చేను గదా... కుసింతసేపు బండి నీడలో తొంగుంటాను" అంటూ బండి నీడలో నడుం వాల్చే డా ముసలాడు.

*"ఆ మంట లార్పకు రాణి! మండని... తెల్లవార్లూ అలా మండిపోనీ...*

*"అంతే?" ఆశ్చర్యంగా ప్రశ్నించింది రాణెమ్మ.*

*"అంతే ఏముంది? రేపు మారెమ్మ పండగకోసం జరిగే మారణహోమం చూసేక ఆర్పేద్దాం. ఇన్నాళ్ళూ మన గుండెల్లో నిత్యాగ్నిలాగ వెలుగుతున్న ఈ కొలిమికి రేపటితో మంగళం పాడేద్దాం!"*

ఇదంత చూస్తున్న భద్రయ్యకు కారం రానుకున్నట్లుంది.

"దొం గెదవ! అందరూ నన్నాజ్ఞాపించే వాళ్ళే... కష్టం తెలీని ముష్కర ముండాకొడుకులు. సాయంత్రానికి కిచ్చీయాలంట! ఏటవుద్ది? ఇంకా తయారుచేయాల్సినవి చాలా ఉన్నాయి. అప్పుడే మధ్యాహ్నం దాటేసింది."

నుదుట పట్టిన చెమటను చేత్తో తుడుచుకున్నాడు భద్రయ్య. అతని మనోఫలకంలో ఆ ముందు రోజుల్లో జరిగిన వన్నీ కదిలేయి.

ఊళ్ళో వ్యవసాయపు పనులు ఈ ఏడు ఇంకా ఆరంభించలే దెవ్వరూ. కాలం నిఘంటువులో కనికరం అన్న మాట లేనేలేదు. ఏటా వర్షాలు పడి భూదేవి తడిసి పులకరించే సమయం రాలేదు. నాళ్ళు పోసేవాళ్ళు, మొక్కలు నాటేవాళ్ళు, పొలాలు దున్నేవాళ్ళు - ఇలా రకరకాల పనులతో తీరిక లేకుండా ఉండే జనంలో ఈసారి చైతన్యం లేదు. జనాలకు చైతన్యం ఇచ్చే వర్షం జాడే లేదు.

అప్పుడెప్పుడో నాటిన పొలాలు ఎండిపోయాయి. మడులలోని మొక్కలు ముడుచుకుపోయేయి. గట్లు బీటలు వారేయి. కాలువలు ఎండిపోయాయి. ఊరిని ఆనుకుని నిరంతరం పారుతూ ఊరి జనా న్నింతదాకా పచ్చగా చూసిన గెడ్డలో ఒక్క నీటి చుక్క కూడా లేదు. పశువులు గ్రాసం వెదుక్కుంటూ గట్లమ్మట పరుగులు పెట్టేయి. వాటిని అదిలించుకుంటూ వెనక్కు మళ్ళించుకుంటున్నారు జనం.

సరిగ్గా ఈ సమయంలోనే పెద్ద రైతు ధర్మరాజు ఇంటి ముందు సమావేశం జరిగింది ఊరి వాళ్ళతో.

"ప్రతి ఏడాది లాగానే ఈ ఏడాది కూడా ఊళ్ళోని మారెమ్మ పండగ ఘనంగా జరపాల్సిందే" అంటూ ముందు కురికింది ధర్మరాజు వర్గం.

"లేదు... పంటలు పోయి, నీళ్ళు లేక తడారిపోతున్న ఇప్పటి బ్రతుకుల్లో మారెమ్మ పండగ అనవసరం." పెద్ద రైతు అక్రమాలు అప్పుడప్పుడు ఎదిరిస్తున్న మరో మార్గం వెనక్కు లాగింది.

ఊళ్ళోని ధనిక వర్గం ధర్మరాజు వేపూ, పేదా - సాదా వర్గం మరో వర్గం వేపూ చీలిపోయింది.

"పండగ చేయనివ్వం. మా ఉసుర్లు పోసుకుని ఇంతవరకూ పెద్దోళ్ళయిన మీకు అడ్డంగా నిలుస్తాం!" పేదా - సాదా ముక్త కంఠాలతో అరిచేరు.

"ఎలా జరగనివ్వరో మేమూ చూస్తాం. అనుకున్న సమయానికి అనుకున్నట్లుగానే పండగ జరిపిస్తాం. ఎవ డడ్డుపడతా డో చూస్తాం!" ధనిక వర్గం హుంకరించింది.

ఏదో ఆలోచిస్తున్న భద్రయ్య ఉలిక్కిపడ్డాడు. కొలిమిలోంచి ఎఱ్ఱగా కాలిన బొగ్గు శకలం తూలి అతని ఒంటిమీద పడింది. అచ్చాదన లేని అతని ఒంటిమీద బొగ్గు శకలం పడిన చోట కాలింది. అంత శ్రమలోనూ కన్నీరు వచ్చింది భద్రయ్యకు.

చక్రం తిప్పుతున్న రాణెమ్మ గుండె గుభిల్లంది.

"కాలిందా ఏటి?" ఆత్రంగా భర్త దగ్గరకు వచ్చింది.

"ఆ! కాలక? ముద్దెట్టుకుంటుందా ఏటి? అసలే ఎఱ్ఱగా రేగిపోయి ఉంది... దీ న్సిగదరగ... ఎంత మంటగా ఉందో చూడు!" అంటూ కాలిన చోట ఉమ్ము రాస్తూ అన్నాడు భద్రయ్య.

భర్త వంక జాలిగా చూసిం దామె.

"ఇక నువ్వు ఇన్ని మెతుకులు తినరాదా?" మెల్లగా అంది.

"మెతుకులా? ఆ మెతుకులు తింటానిక్కూడా ఖాళీ ఎక్కడిది? ఎదవ గొడవలు కాదు గాని, మన ప్రాణాలమీదకు వచ్చిం దిప్పుడు. ఊరి తగువు మన కత్తుల్తో గాని చల్లారేలాగ లేదు."

విచారంగా అన్నాడు భద్రయ్య.

ఒక్కో కత్తి తయారుచేస్తుంటే ఈ కత్తి ఎన్ని కుత్తుకలు తెగ నరుకుతుందో నన్న బాధ రగలజొచ్చిం దతని ఎదలో...

"దేవుడా! జరగబోయే మారణకాండలో నా పాత్ర పాప పంకిలమైపోతోంది. ఈ పాపం నుంచి నువ్వే రక్షించాలి..."

చేతు లెత్తి ఆ భగవంతుడిని ప్రార్థించాడు భద్రయ్య.

"ఇందాకట్నించి ఇన్ని మెతుకులు దినమని అడుగుతున్నాను. నా మాట ఇనిపించుకోవా?" బాధగా అడిగింది రాణెమ్మ.

"తింటానులే! ఈ పనంత పూర్తవ్వనీ!" జవాబిచ్చేడు.

ఆమె మనస్సు ద్రవించిపోయింది భర్త పరిస్థితిని జూసి. ఎప్పు డక్కడికి వచ్చేడో తెలీదు - ఇందాకటి బండి ముసలాడు అక్కడకు వచ్చి నించుని ఇద్దర్నీ మౌనంగా గమనిస్తున్నాడు.

"ఇదిగో... భద్రయ్యా! నే నలాగ ఊళ్ళో కెళ్ళి వస్తాను. ఈలోగా తయారైన వాటిని ఈ పక్కన పెట్టు. అన్నీ ఓసారే బండిమీద ఏసుకుని ఎల్లిపోతా ను అట్నిం చొచ్చి" అంటూ, భద్రయ్య ఏమి చెపుతున్నాడో వినిపించుకోకుండా గెడ్డ గట్టమ్మట నడిచి వెళ్ళిపోయేడు ముసలాడు. అతను కనుమరుగైనంతవరకూ చూసి దీర్ఘంగా నిట్టూర్చింది రాణెమ్మ.

బొగ్గుల్లో పెట్టిన ఇనుప ముక్కలన్నీ నిప్పు కంటే ఎఱ్ఱగా తయారైనాయి. ఏదో దీక్ష వహించిన వాడిలాగ నడుం బిగపట్టి లేవబోయేడు భద్రయ్య. అప్పుడు అనిపించింది తనకి ఆక లేస్తున్నట్లు. భార్య వంక చూసేడు. ఏదో తనలో తనే నెమ్మదిగా గొణుక్కుంటూ చక్రాన్ని త్రిప్పుతోం దామె. ఆమె ముఖం కమిలిపోయి ఉంది.

"రేపు ఈ ఊళ్ళో జరగబోయే దారుణ మారణ హోమానికి యజ్ఞకర్తవు, భర్తవు నీవే... నీ చేతులమీదుగా తయారుచేస్తున్న ఈ కత్తులు ఎందరో అమాయకుల ప్రాణాల్ని తీయబోతున్నాయి. ఎఱ్ఱటి నెత్తురు నీ కొలిమి నుంచే పుట్టడానికి సిద్ధంగా ఉంది. మనిషిని మనిషి నరుక్కునేందుకు, ప్రాణాల్ని తీసిందుకు పనిముట్లు నువ్వే చేస్తున్నావు. ఆ పెద్ద రైతు కొమ్ము కాస్తూ బీదా - సాదా జనాలకు ద్రోహం చేస్తున్నావు. ఈ పాపం నీదే... ఈ పాపం నీదే..."

ఎవరో తన ముందు నించుని తనను వేలెత్తి చూపుతూ అంటున్నట్లుగా గజగజా వణికిపోయేడు భద్రయ్య.

పొగులు పెట్టిన కత్తుల వంక చూసేడు. అవన్నీ చిక్కటి, ఎఱ్ఱటి రక్తాన్ని పూసుకుని మెరుస్తున్నాయి. ఎన్ని కంఠాలు నరికేయో... ఎన్ని గుండెల్ని చీల్చి ముక్కలుగా తరిగేయో అర్థం గావడంలే దతనికి. పిచ్చిగా... వెర్రిగా... వాటివంక చూసేడు.


దూరంగా గెడ్డ ఒడ్డున ఎవరో కుర్రాళ్ళు దెబ్బలాడుకుంటున్నారు. వాళ్ళ చేతుల్లో కర్రముక్క లున్నాయి. అవి కర్రల్లాగ గాక తను తయారుచేసిన కత్తుల్లాగ కనిపించేయి భద్రయ్యకు.

ఉన్నట్లుండి చక్రం ఆగిపోయింది. రాణెమ్మ ఛివాల్న లేచింది. ఆలోచనలు ఆపి అటు చూసేడు భద్రయ్య. విసవిసా నడుస్తూ అక్కడినుంచి కదిలి ఇంట్లోకి దూరిం దామె. ఆమె వెనకనే తనూ కదిలేడు భద్రయ్య.

"కడుపు కాల్చుకుని మరీ పొద్దుట్నుంచి కత్తులు చేస్తున్నావు. అంతలోనే నువ్వు చేస్తున్న ఈ పని పాపం అని ఆగిపోతున్నావు... కాని... కాని..." ఆగింది రాణెమ్మ.

ఆమె వంక అయోమయంగా చూస్తున్నాడు భద్రయ్య.

"పాపం! పుణ్యం అని ఆలోచనల్లో పడి




## కాలము - గతుకులు

ఉత్తరాది నుండి కారులో యాత్ర చేస్తున్న శ్యామ్‌లాల్ హైదరాబాదులో తార్నాక దగ్గరకు వచ్చి ఆగాడు. పక్కనే పాన్‌షాప్‌లోని ఆసామిని అడిగాడు - "నేను మెహిదీపట్నం వెళ్ళాలి. ఇక్కడ నుండి ఎంతసేపు ప్రయాణం?"

"సుమారు మూడు గంటలు" అన్నాడు ఆసామి.

"ఏవిటీ అంత దూరమా?" అని ఆశ్చర్యపడిన శ్యామ్‌లాల్‌కు - "అబ్బే అంతదూరం అని కాదండీ! 'అన్ని గతుకులు అని అర్థం!" అని జవా బిచ్చాడు హైదరాబాదు గతుకుల బతుకుతో రోసిపోయిన ఆసామి!



ఎర్రిముగం పెడుతున్న మనిషీ! నీకు చీమూ, నెత్తురూ లేవా?'' చివాల్న ప్రశ్నించింది రాణెమ్మ.

ఆమె కళ్ళు కొలిమిలోని నిప్పు కణికల్లా మారేయి.

''రెండు సంవత్సరాలుగా నీలో మార్పుకోసం ఎదురుచూస్తున్నాను... ఎప్పటికైనా ఈ ఊరిమీద, ఆ పెద్ద రైతుమీద వగ తీర్చుకుంటావన్న ఆశతో ఏనాడో చచ్చిపోయిన మనస్సును ఆశతోనే బ్రతికించుకుంటున్నాను. కాని, నీకు ఆనాటి దారుణం ఏదీ గుర్తులో లేదు. నీ కళ్ళముందే జరిగిన ఘోరం నువ్వు మరిచిపోయినా, నేను మరిచిపోలేను. వదేళ్ళొచ్చిన నా కొడుకును ఈ ఊరు దారుణంగా పొట్టన బెట్టుకుంది. న్యాయం కోసం అడగడానికి వెళ్ళిన నిన్ను పెడరెక్కలు విరిచి చెట్టుకు కట్టేసేరు. అందరూ చూస్తుండగానే, నీ కళ్ళ ఎదుటే నన్ను...''

ఇక చెప్పలేక గుండెలు బ్రద్దలైనట్లుగా ఏడుస్తూ నేలమీద కూలిపోయింది రాణెమ్మ.

అంతా... అంతా... భద్రయ్య కళ్ళముందు బీభత్సంగా భయానకంగా... పరమ దారుణంగా... నీచంగా... నికృష్టంగా... కదలాడింది మళ్ళీ గతం మరోసారి గుర్తొచ్చి ఆగిపోయింది.

''రాణీ!''

ఆవేశం అంచులు దాటి పొంగి ప్రవహించేందుకు సిద్ధంగా ఉన్న ఆ సమయంలో తనను తాను కంట్రోలు చేసుకున్నాడు భద్రయ్య.

''ఈ చేతుల్తో అల్లారుముద్దుగా పెంచుకున్న కొడుకును పెద్ద రైతు మనుమలు ముక్కలుగా చేసినప్పుడు, నా చేతులు విరిచి కట్టి నిన్ను దారుణంగా అవమానించినప్పుడు, న్యాయం అడిగిన నన్ను అక్కడున్న వాళ్ళంతా ఏకమై పరిహాసం చేసినప్పుడూ... ఆ పెద్ద కామందు ధర్మరాజును నా కత్తితో ముక్కలు ముక్కలుగా నరికి పారెయ్యాలనే అనుకున్నాను. కాని... మనలాంటి వారికి ఆవేశం చేటు తెస్తుందని ఆగేనప్పుడు. నా మనస్సులో మండుతున్న ప్రతీకారం మాత్రం చల్లారలేదు. అందుకే ఈ ఏడాది మారెమ్మ పండగకోసం పట్టా కత్తులు చేయమని ఆ పెద్ద రైతు అడిగినప్పుడు చేయడానికే నిశ్చయించుకున్నాను. ఎంత శ్రమయినా కత్తులు చేస్తున్నాను. వాళ్ళలో వాళ్ళు నరుక్కుని చస్తేగాని నా కొడుకు ఆత్మ శాంతించదు. నీకు జరిగిన అన్యాయానికి తగిన శిక్ష వాళ్ళకు పడేదాక నేను శాంతించే దసలే లేదు.'' ఆవేశంగా ఊగిపోయేడు భద్రయ్య.

అప్పటికే పొద్దు వాలిపోయింది. ఊళ్ళో కెళ్ళిన ముసలి రైతు తిరిగి వచ్చేసేడు.

''ఏం భద్రయ్యా? పని పూర్తయింద ప్రశ్నించాడు.

కొలిమి వంక చూసేడు భద్రయ్య నిశ్శబ్దం ఎఱ్ఱటి నాలుకలు చాచుకుని ఉధృతమై పైకెగి పడుతున్నాయి అగ్నిశిఖలు... కళ్ళలో కాంతులు ప్రతిఫలిస్తుంటే ఏదో ఆలోచన కదిలి మునలాడిని ఓ మూలకు తీసుకెళ్ళేడు భద్రయ

తయారైపోయిన కత్తు లన్నింటినీ ఓ వ పేర్చసాగింది రాణెమ్మ. నిప్పులా రేగుతున్న ఆ మనస్సులో ప్రతీకార వాంఛ ఇంకా చెలరేగుతూ ఉంది.

ఇన్నాళ్ళకు చిక్కిన ఒకే ఒక్క అవకాశాన్ని త భర్త సద్వినియోగం చేసుకోవడం లేదన్న బా ఆమెలో దొలుస్తోంది.

ఏవేవో మాట్లాడుకున్నాక అట్నించి తిరిగొచి భద్రయ్యా, ఆ మునలాడూ కత్తులన్నీ బండిపై సర్దేసేరు.

''వెళ్తాను భద్రయ్యా!'' అంటూ బండిన తోలుకుంటూ గెడ్డలోని గోర్జె వెంబడి ఊ రవతల మారెమ్మ గుడివేపు బండి పోతుంటే బాధగ నిట్టూర్చింది రాణెమ్మ.

భద్రయ్యలో సరిగ్గా అప్పుడే వింత నవ్వ కదలాడింది. అది అలా అలా పెరిగిపోతూనే ఉంది. ఉన్మాదంగా నవ్వుతున్న భర్త వంక అయోమయంగా చూసింది రాణెమ్మ.

అక్కడ ఉన్న పెద్ద పాత్రలోని నీళ్ళు తీసుకుని కొలిమిలోని మండుతున్న బొగ్గుల్ని ఆర్పెయ్యడానికి సిద్ధమౌతున్న భార్యను ఒక్క కేకతో ఆపేసేడు భద్రయ్య.

''ఆ మంట లార్పకు రాణీ! మండనీ... తెల్లవార్లూ అలా మండిపోనీ..''

''అంటే?'' ఆశ్చర్యంగా ప్రశ్నించింది రాణెమ్మ.

''అంటే ఏముంది? రేపు మారెమ్మ పండగకోసం జరిగే మారణహోమం చూసేక ఆర్పేద్దాం. ఇన్నాళ్ళూ మన గుండెల్లో నిత్యాగ్నిలాగ వెలుగుతున్న ఈ కొలిమికి రేపటితో మంగళం పాడేద్దాం!''

ఇంకేం మాట్లాడకుండా ఇంటి లోపలకి వెళ్ళిపోయేడు భద్రయ్య.

ఆ మర్నాడు...

మారెమ్మ పండగకోసం జరిగిన కొట్లాటలో అవతల వర్గం వాడి చేతిలోని - భద్రయ్య తయారుచేసిన పదునైన కత్తితో పెద్ద రైతు ధర్మరాజు తల తెగి నేలమీద రాలిపోయిందనీ, అలాగే అతని వర్గం వాళ్ళని అవతల వాళ్ళు తమకు భద్రయ్య పంపిన కత్తుల్తో చీల్చి చెండాడేరని రాణెమ్మకు ఎంతమాత్రం తెలీదు.

ఎడ్ల బండితో వచ్చిన ఆ మునలాడిని దువ్వి, భద్రయ్య తను తయారుచేసిన కత్తులన్నీ పెద్ద రైతు ధర్మరాజుకు గాకుండా, అవతలి వర్గం వాళ్ళకు అందేలాగ పంపించాడన్న పచ్చి నిజం కూడా భద్రయ్యకే తప్ప వేరెవ్వరికీ తెలీదు.

భద్రయ్య ఈ విషయాన్ని తన భార్య రాణెమ్మకు చెప్పలేదు. ★